www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 05, ఆగస్ట్ 2024 పేజీలు: 04

## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శంకుస్థాపన



పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-ఆగస్టు 04:

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పెద్ద వంగర మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా, మిగతా 5లో..

# విద్యుత్ ఉత్పత్తిలో శ్రీశైలం ఎడమ గట్టు పవర్ హౌస్ తొలిస్థానం

## ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ.100 కోట్ల ఆదాయం



- ఆదివారం నాటికి 178.121 మెగా యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి
- సొరంగ మార్గంలో ఉన్న జపాన్ టెక్నాలజీ యూనిట్ల మరమ్మతుల కోసం వాయిత్ యూరోపియన్ కంపెనీ పరిశీలన
- పవర్ హౌస్ లో పనిచేస్తున్న అందరి కృషి ఫలితమే పవర్ జన్రేట్ అవుతుంది..
- కరెంట్ అంతరాయం ఉండనే ఉండదు..
- శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ శాఖ సీఈ సూర్యనారాయణ వెల్లడి

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-ఆగస్టు 4:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో శ్రీశైలం ఎడమ గట్టు పవర్ హౌస్ మొదటి స్థానంలో ఉందని శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ శాఖ సిఈ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నేటి ఫోకస్ న్యూస్తో ముఖాముఖి ఇంటర్వ్యూలో సిఈ మాట్లాడుతూ..

రాష్ట్ర వ్యాప్తంగా ఎడమ గట్టు పవర్ హౌస్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వానికి రూ.100కోట్ల ఆదాయం సమకూర్తుందని ఆయన తెలిపారు. సంవత్సరం టార్గెట్లో 1331 మెగా వాసుల యూనిట్లు ఉండగా.. ఆదివారం నాటికి 178.121 మెగా యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేశామని తెలిపారు. గత సంవత్సరం విద్యుత్ ఉత్పత్తి కంటే ఈ సంవత్సరం విద్యుత్తు ఉత్పత్తిని అధిగమిస్తామన్నారు. 2021 సంవత్సరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో శ్రీశైల ఎడమ గట్టు తెలంగాణ సొరంగం విద్యుత్తు పవర్ హౌస్ లో అత్యాధునిక విద్యుత్తు మిగతా 2లో..








# పర్యాటక సందడి

- శ్రీశైలం డ్యాం దృశ్యాలను తిలకిస్తున్న వేలాది మంది పర్యాటకులు, భక్తులు
- నల్లమల్ల ఘాటు మలుపులలో భారీ ట్రాఫిక్ జామ్..
- శ్రీశైలం చేరుకోవాలంటే గంటల ప్రయాణం చేయవలసిందే?
- మరో పుష్కరాలుగా తలపిస్తున్న శ్రీశైలం డ్యాం..
- మన్ననూర్, దోమల పెంట చెక్పోస్టుల దగ్గర కిలోమీటర్ల కొద్దీ వాహనాలు క్యూ లైన్ లు
- ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి డ్యాం దృశ్యాలను తిలకిస్తున్న పర్యాటకులు
- ప్రధాన జాతీయ రహదారుల వెంట ఎటు చూసినా హెూటల్స్.. టీ స్టాల్స్ దర్శనం..

2లో..

# విద్యుత్ ఉత్పత్తిలో శ్రీశైల ఎడమ గట్టు పవర్ హౌస్ తొలిస్థానం



(మొదటిపేజీ తరువాయి..)

మోటార్ నాలుగు పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. కాలిపోవడం వల్ల కోట్లలో ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు. ఆ ప్రమాదంలో కౌరవులు పనిచేస్తున్న 9మంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ఆ ఘటన నేటికీ మా హృదయాలను చెల్లించి వేస్తుంద ని ఆవేదనతో తెలిపాడు. ముమ్మాటికీ ఇక ముందు ఎలాంటి చిన్న సంఘటన కూడా చోటు చేసుకోకుండా టెక్నాలజీ సిస్టంతో సొరంగంలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న ఎడల ఆల్మట్టి డ్యాం నుండి జూరాల, సుం కేసుల తదితర ప్రాజెక్టుల నుండి భారీగా వరద నీరు శ్రీశైలం డ్యాంకు చేరుకోవడం పట్ల పవర్ జనరేట్ శరవేగంగా కొనసాగుతుందని తెలిపారు. లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాం కు చేరుకోవడం పట్ల విద్యుత్ అంతరాయమే తలెత్తకుండా చేసే మార్గంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కృష్ణమ్మ నీరు పరవళ్ళు తొక్కుకుంటూ లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుకోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ 1331 మెగా యూనిట్లు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న దాన్ని అధిగమించేందుకు మా యూనిట్ సిబ్బంది విద్యుత్ ఉత్పత్తి చేసేలా అనేక ప్రయత్నాలు, ప్రణాళికలు చేసుకునేందుకు సిద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శ్రీశైలం ఎడమ గట్టు స్వరంగం మార్గంలో ఉన్న ఆరు విద్యుత్తు మెగావాట్ల మోటార్స్ ఉండగా ప్రస్తుతం 5 మోటార్స్ పంపింగ్ లో ఉన్నాయన్నారు. గడిచిన నెల 22 తేదీ నుండి ఈ నెల ఆగస్టు ఆదివారం నాలుగో తేదీ వరకు 18.74 మెగావాట్లతో మొత్తంగా మెగా యూనిట్స్ విద్యుత్ ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా విద్యుత్ను తయారు చేస్తున్నామన్నారు. ఒక్క యూనిట్ విద్యుత్ కాస్ట్ 49 పైసలు మాత్రమే ఖర్చవుతుందన్నారు. రాష్ట్రంలో ఇంత తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మరెక్కడ లేదని తెలిపారు.

**రాష్ట్రానికి శ్రీశైలం ఎడమ గట్టు స్వరంగ పవర్ హౌస్ ద్వారా రూ.1000కోట్ల ఆదాయం..**

శ్రీశైలం ఎడమ గట్టు స్వరంగంలో అత్యధిక టెక్నాలజీ యంత్రాలను అమర్చడం పట్ల ఎలాంటి అంతరాయం తలెత్తకుండా విద్యుత్ ఉత్పత్తి చేయడం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 100 కోట్లు ఆదాయం రావడం జరుగుతుందని, గతంలో తలెత్తిన సమస్యలు పునరాగం కాకుండా టెక్నాలజీతో అధికా రులు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. గత రెండు నెలల క్రితం జులై 24వ తేదీన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క... మరో మంత్రి జూపల్లి కృష్ణారావు.. జిల్లా ఎమ్మెల్యేలు శ్రీశైలం ఎడమ గట్టును సందర్శించడం జరిగింది. పవర్ హౌస్ లో ప్రస్తుతం ఎన్ని మూటలు పనిచేస్తున్నాయి, విద్యుత్తు సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకు న్నందుకు సంబంధిత అధికారులతో గంటపాటు స్వ రంగా మార్గంలోని ఉన్న పవర్ హౌస్ లోనే అధికా రులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం ది. ప్రభుత్వం నుండి నిధులు ఇవ్వడానికి అధికారుల తో సుదీర్ఘంగా మాట్లాడడం జరిగింది. ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చర్యలు తీసుకో వాల్సిన బాధ్యత మీపై ఎంతైనా ఉందని తెలిపారు. జపాన్ టెక్నాలజీతో ఆరు మో టర్లు ఉండగా అందులో ఒకటి పనిచేయడం లేదని ఉపముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి విషయంపై తక్షణమే పను లు చేపట్టాలని అధికారులకు తెలుపగా వాయిత్ కంపెనీ యూరప్ దేశానికి చెందిన టెండర్ ఒప్పందం కుదిరింది అన్నారు. వారు పనులు చేపట్టడానికి సంక్షిప్తంగానే ఉన్నారని, మరో నాలుగు నెలలు పనులు చేయడానికి ముందుం డి.. ఏడాది కాలంలో అన్ని మోటార్లు పనిచేందుకు మా అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.





**గతంలో జరిగిన లోపాలను ఇక ముందు రాకుండా ప్రత్యేక ప్రణాళికలు..**

గతంలో స్వరంగం మార్గం లో జరిగిన దుర్ఘటన భవిష్య త్తులో ఆలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రస్తుతం టెక్నాలజీ యంత్రాల ద్వారా సీసీ కెమెరాల నిఘా నేత్రంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందన్నారు. సొరంగం మార్గంలో ఎలాంటి చిన్న ప్రాబ్లం ఉత్పన్నం అయిన... ఒకవేళ విద్యుత్ అంతరాయం చోటు చేసుకున్న తక్షణమే విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ప్రత్యేక దృష్టి కేటాయించడం జరిగిందని సిఈ సూర్యనారాయణ తెలిపారు.

# పర్యాటక సందడి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) -చారకొండ వెంకటేష్ ఆగస్టు 4:**

భారీ వర్షాలు ఎగువ ప్రాంతంలో కురవడం పట్ల శ్రీశైలం డ్యామ్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుకోవడం పట్ల శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారుతుంది. డ్యాం అధికారులు వరద నీరు వచ్చి చేరి చూడడం పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తూ డ్యాం కు ఎలాంటి ప్రమాదం పొంచి ఉండకుండా నీటిని దిగువ ప్రాంతమైన నాగార్జునసాగర్కు పంపుతున్నారు. గత 12 రోజుల నుండి ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని బట్టి డ్యామ్ అధికారులు గేట్లను ఎత్తుకు తెరిచి నీటిని వదిలేస్తున్నారు. ఆదివారం నాటికి శ్రీశైలం డ్యాం 12 గేట్లను ఎత్తివేసి... 20 ఫీట్ల మేర ఎత్తులో కి నీటిని వదలడం జరుగుతుందని అధికారులు తెలిపారు. శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారడంతో పాటు ఒకేసారి 12 గేట్లు ఎత్తడం పట్ల ఎడమ గట్టు... గుడిగట్టు ఘాటు రోడ్ల వెంట వేలాది వాహనాలు రావడం పట్ల భారీ ట్రాఫిక్ అంతరాయం తలెత్తింది. డ్యాం దగ్గర డ్యామ్ దృశ్యాల ప్రేమికులు సెల్ఫీలతో సహా కుటుంబంతో వచ్చి ఫోటోలు దిగి బాగా ఎంజాయ్ చేస్తున్నారు. దాదాపు శ్రీశైలం ఎడమ గట్టు కుడి గట్టు రోడ్డు పది కిలోమీటర్ల మేర ఉన్నప్పటికీ కంటికి కనిపించే దూరం వరకు వాహనాల రాకపోకలే



కనిపిస్తున్నాయి. రోజుకు వేలల్లో భక్తులు, పర్యాటకులు శ్రీశైలం డ్యాం అందాలను చూడడానికి బారులు తీస్తున్నారు. మరో పుష్కరాలుగా శ్రీశైలం డ్యాం దృశ్యాలను తిలకించేందుకు బారులు తీస్తున్న పర్యాటకులు.. పుష్క రాల సమయంలో శ్రీశైలం జాతీయ రహదారి మార్గం వెంట వేలాదిగా వా హనాల రాకపోకలు జరిగాయి. ప్రస్తుతం గడిచిన 10 రోజుల నుండి శ్రీశైలం డ్యాం గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తివేయడం పట్ల వాటి దృశ్యాలను చూడడానికి భక్తులు, పర్యాటకులు రోజుకు వేల సంఖ్యలో బారులు తీరారు. అచ్చంపేట నియోజకవర్గం లోని మన్ననూరు గ్రామం ఫారెస్ట్ గాట్ నుండి దాదాపు 84 కిలోమీటర్ల మేర వాహనాల ట్రాఫిక్ జామ్ తలెత్తింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ప్రధాన ఘాటు మలుపుల దగ్గర ట్రాఫిక్ జామ్ ఏర్పడడం పట్ల శ్రీశైలం మల్లికార్జున స్వామి దగ్గరికి చేరుకోవడానికి 6-8గంటలు పడుతుందని వాహనదారులు వాపో తున్నారు. ప్రధాన ఘాటుల దగ్గర భారీ ట్రాఫిక్ జామ్ తలెత్తడంతో పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటు న్నారు.

**మన్ననూర్-దోమల పెంట చెక్పోస్టుల వెంట 5, 6కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్..**

శ్రీశైలం దేవస్థానానికి వారంలో రెండు మూడు రోజులు రద్దీగానే ఉం టుంది. అలాంటిది శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేయడంతో గత 12 రోజుల నుండి ట్రాఫిక్ జామ్ ఎక్కువైంది. శని, ఆదివారాలు సెలవు దినం ఉండడం పట్ల హైదరాబాద్ నగరం నుండి వేలాదిగా భక్తులు, పర్యాటకులు తరలి రావడంతో ప్రధాన చెక్పోస్టుల దగ్గర భారీ ట్రాఫిక్ తలెత్తుతుంది. ఓ పక్క నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరీక్షలు ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడం పట్ల వాటిని వాహనాల ద్వారా తీసుకురాకుండా ప్రతి వాహనం తనిఖీలు చేయడం పట్ల ఫారెస్ట్ అధికారులకు సిబ్బందికి ప్లాస్టిక్ నుండి నివారించేం దుకు పెద్ద సవాల్ గానే మిగిలింది. అయినప్పటికీ శ్రీశైలం వెళ్తున్న ప్రతి వాహనాన్ని పఠిన శాఖ సిబ్బందితో తనిఖీలు చేపడుతూ వాటర్ బాటిల్స్... ప్లాస్టిక్ కవర్సులను పూర్తిగా చెక్పోస్టుల దగ్గర్నే తీసేసుకుంటున్నారు.

**శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారుల వెంట హెూటల్స్.. టీ స్టాల్స్.. చిరు వ్యాపారం..**

పుష్కరాలను తలపించే విధంగా శ్రీశైలం డ్యాం అందాలను తిలకించేందుకు రోజుకు వేలాదిగా భక్తులు, పర్యాటకులు వస్తుండడంతో శ్రీశైలం జాతీయ రహదారిపై ఎక్కడ చూసినా స్టార్ హెూటల్లు... టీ స్టాల్స్... చిరు వ్యాపారుల జోరు కొనసాగుతుంది. హైదరాబాదు నుండి శ్రీశైలం వెళ్లే వరకు ప్రధాన రోడ్డు మార్గం వెంట ఎక్కడ చూసినా హెూటల్స్... టీ స్టాల్స్... చిరు వ్యాపారులు వ్యాపారంలో మంత్రముగ్ధులు అవుతున్నారు. మరికొన్నిచోట్ల పర్యాటకులను, భక్తులను ఆసరాగా చేసుకొని వ్యాపారులు నిలువుగా దోచేస్తున్న దుస్థితి ఏర్పడింది. ఏదేమైనాప్పటికీ హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి వాహనాల రద్దీతో కిటకిటలాడుతుంది.







# బోనకల్ మేఘ శ్రీ హాస్పిటల్ లో బిపి, షుగర్, కంటి 47 వ ప్రత్యేక క్యాంపు విజయవంతం






**-బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**-మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్, డి సాయికుమార్**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు:

బోనకల్ మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశ్ రావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్,కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్, డి సాయికుమార్ లు మాట్లాడుతూ..సిపిఐ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు పేదలకు, బడుగు బలహీన వర్గాలకు కోసం తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు. ప్రకాశరావు కుటుంబీకులు, సీపీఐ మండల పార్టీ ఆయన ఆశయాలను కొనసాగించడం గొప్ప విషయమన్నారు.మంచి సదృశ్యంతో బిపీ, షుగర్, కంటి క్యాంపును రూపొందించి పేద, మధ్య తరగతి వారికి మెరుగైన వైద్యపరీక్షలు, మందులు పంపిణీ చేస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. కోవిడ్ మహమ్మారి ఆరోగ్యవంతులను కూడా బిపీ, షుగర్, పక్షవాతం తదితర అనారోగ్య బాధితులను చేసిందన్నారు. అనియంత్రిత మధుమేహంతో ప్రమాదకర గుండె, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు సంభవించి తీవ్ర అనారోగ్యపాలు చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా బిపీ, షుగర్ ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. వీటిలో ఎక్కువగా వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయ న్నారు. ఈ మందులు ఖర్చు నెలకు రూ.1,000 నుండి రూ.5 వేలు పైగా ఉంటుందని, ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు.ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, డి సాయికుమార్ లు వైద్యసేవలు అందించగా, కంటి వైద్యులు సూతగాని శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. అనంతరం క్యాంపులో 100 మంది పేషంట్లకు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ ఆర్ఎంపీపీడబ్ల్యూ టీవీస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు ల చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏలూరు పూర్ణచంద్, ఏనుగు కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీలు ముక్కపాటి అప్పారావు, గుగులోత్ రమేష్, సిపిఎం నాయకులు దారగాని కృష్ణమూర్తి, క్యాంప్ నిర్వాహకులు అకెన పవన్, యంగల గిరి, క్యాంప్ సహాయకులు విజయ,రేణుక,సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## రెప్పపాటులో మహిళ ప్రాణాన్ని కాపాడిన ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఆగస్టు 04:

ఈ భూమిమీద ఇంకా నీకు నూకలుఉన్నాయి అంటారు పెద్దలు.అటువంటి సంఘటన మధిరపట్టణంలో చోటుచేసుకుంది.మధిర మోటమర్రి స్టేషన్ల మధ్య రైలు పట్టాలపై ఒకమహిళ అనుమానాస్పదంగా వెళుతున్న విషయాన్ని చుట్టుపక్కలవారు గమనించి పట్టుకునే ప్రయత్నం చేయగా వారిని కొట్టి , నోటితోకొరికి రైలుపట్టాలపై అలాగే పరిగెత్తుతూ వెళుతుండగా వెంటనే స్థానికులు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూటీం వారికిమరియు రైల్వే పోలీసులకు సమాచారం అందించగా.హుటాహుటిన రైలు వంతెన నుండి సుమారు మూడు కిలోమీటర్లు రైలుపట్టాలపై పరిగెత్తి రెప్పపాటులో రైలు కింద పడబోయిన గుర్తుతెలియని మహిళను రక్షించి అనంతరం సదరుమహిళ పరిస్థితిని గమనించి మతిస్థిమితం కోల్పోయిన మహిళగా తెలుసుకొని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ హోం అనాధ ఆశ్రమానికి తరలించడం జరిగింది.సమాచారం తెలిసిన వెంటనే సమయానికి రైల్వే పోలీసులు మరియు ఆర్కే ఫౌండేషన్ వారు సంఘటన స్థలానికి చేరుకుని సదరు మహిళను కాపాడడంతో పలువురువారిసేవలకు ప్రశంసల జల్లుకురిపించారు.ఈ మహిళ గురించి సమాచారం తెలిసినవారుదయచేసి మధిర రైల్వే పోలీసులకు గాని ఆర్కే ఫౌండేషన్ వారికిగాని సమాచారం అందిచగలరు.

## నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**పలు కార్యక్రమాలకు హాజరైన శాసనసభ్యులు శ్రీ గణేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 04:



కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, శాసనసభ్యులు శ్రీ గణేష్ కోరారు. నియోజకవర్గ పరిధిలోని బొలంరాయి శ్రీ దండు మారెమ్మ , శ్రీ సీతాల పోచమ్మ, నల్ల పోచమ్మ , రేణుక ఎల్లమ్మ, 150వ డివిజన్లోని మహేంద్రాహిల్స్ రాజరాజేశ్వరి ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తో కలిసి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దల నరసింహ, ముప్పిడి మధుకర్, తేజ్ పాల్, సంతోష్ యాదవ్, సదానంద గౌడ్, యేసు రత్నం, బాబూరావు, నరసింహ, లక్ష్మణ్ ,శివ, కాశి, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇక నుంచి వేగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

**-జాప్యం లేకుండా చర్యలు చేపడతాం....**

**-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి....**

**-నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో 201మందికి రూ.84.53లక్షల మేరకు లబ్ధి**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఖమ్మం బ్యూరో ఆగస్టు 04:



పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ.38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ.46.20లక్షలు మొత్తం రూ.84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా డబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు.

**విపక్షానిది అవివేకం..**

కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష,చంద్రశేఖర్, బోయిన వేణు, పెండ్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫోకస్ న్యూస్

సోమవారం 05, ఆగష్టు 2024

# మేడారం సమ్మక్క, సారక్క శాశ్వత



## అభివృద్ధి పనుల ప్రాణాలిక సిద్ధం చెయ్యాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ రాజ్ గ్రామీణ అభివృద్ధి అభివృద్ధి స్త్రీ.శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా. ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 04

మేడారంలో శాశ్వత అభివృద్ధి పనుల అంచనా ప్రణాళికలను సిద్ధం చేయాలి:: రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.చారిత్రాత్మకమైన దేవుళ్ల గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసే విధంగా ఉండాలి.మేడారంలో శాశ్వత అభివృద్ధి పనుల అంచనా ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఆదివారం ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో 2024 శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఖర్చులు, మేడారం అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్యా పాల్ రెడ్డి లతో సమీక్షా సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్స్ పై షెడ్స్ నిర్మాణం చేపట్టాలని, గిరిజన పూజారుల నుంచి అభ్యంతరాలు తలెత్తితే వారికి అర్థమయ్యేలా పిపిటిల ద్వారా వివరాలను ప్రదర్శించాలని తెలిపారు.వర్షాకాలం తర్వాత అక్టోబర్ మాసం నుంచి పనులు సాఫీగా జరుగుతాయని తెలిపారు.అందరూ అధికారులు కలిసి సమన్వయం తో జాతర విశిష్టత తెలియజేసే విధంగా పనిచేయాలి. అధికారులు మనస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని మేడారం జాతరకు వచ్చే భక్తులకు అణువణువునా సమ్మక్క సారమ్మ దేవతల ఆధ్యాత్మిక కనబరిచే విధంగా ఈ ప్రాంతాన్ని రూపొందించాలని, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలని, మేడారం జంపన్న వాగు పరివాహక ప్రాంతం చుట్టూ చెట్ల పెంపకం, పార్క్స్, హట్స్ ఏర్పాట్లకు సంబంధించి సలహాలు సూచనలు అందించాలని తెలిపారు.



మేడారం జాతర అభివృద్ధి పనులను అంకితభావంతో నిర్వర్తించాలని, రాబోయే జాతరలో మహా అద్భుతాన్ని సమక్క – సాలమ్మ సన్నిధిలో ఆవిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. గత జాతరలో జరిగిన లోపాలను సమస్యలను దృష్టిలో ఉంచుకొని అలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవడానికి సమస్యలను పరిష్కరించడానికి వాటికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

మేడారం ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ స్మృతి వనం, క్యూ లైన్ డెవలప్మెంట్ , జంపన్న వాగు చుట్టూ పార్కింగ్ ఏర్పాటు చేయాలని , కాటేజెస్ నిర్మాణం, పార్కుల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులతో సుదీర్ఘ రివ్యూ సమావేశం జరిగినది. మేడారం అభివృద్ధి పై మంత్రి దిశా నిర్దేశం చేసారు. 5 వ తేదీ నుండి 9 వ తేది వరకుఐదు రోజులు నిర్వహించనున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అధికారులు తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు అని నిరూపించే విధంగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించాలని సూచించారు. అద్భుతంగా తీర్చిదిద్దిన గ్రామాన్ని , ఆ గ్రామ ఇంచార్జీ అధికారికి స్వతంత్ర దినోత్సవం రోజున సత్కరించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు ఎంత మంచిగా పని చేస్తే అంత మంచి పేరు వస్తుందని , అలాంటివారు చరిత్రలో నిలిచిపోతారని చేసిన పనికి తప్పకుండా ఫలితం ఏదో ఒక రూపంలో వస్తుందని, వెనుకబడ్డ ములుగు జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలని మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థానిక మంత్రి సలహాలు సూచనలు ఆదేశాల ప్రకారం జిల్లా యంత్రాంగం కలిసికట్టుగా 2024 లో జరిగిన జాతరను విజయవంతం చేశారని అన్నారు. తాత్కాలిక అభివృద్ధి పనులు కాకుండా సమగ్ర అభివృద్ధి పనులు మేడారం ప్రాంతం లో జరగాలని వాటికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారులు అభివృద్ధి కోసం 28 ఎకరాల భూమిని అందించడం జరిగిందని, ఆ ప్రాంతంలో చేయాల్సిన అభివృద్ధి పనులు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. చారిత్రాత్మకమైన దేవుళ్ళ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చూపించే విధంగా మేడారం లో ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానికి అందరూ సహకరించాలని కోరారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై పూజారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని, మేడారం ప్రాంతానికి వచ్చే భక్తులకు పర్యాటకులకు మంచి ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణాన్ని కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.

గత జాతరలో ప్రభుత్వం 110 కోట్ల రూపాయలను అభివృద్ధి పనుల కోసం కేటాయించిందని, వాటిలో సివిల్ వర్క్స్ కు 66 కోట్లు, జాతర నిర్వహణకు 24 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.

మరో 20 కోట్ల రూపాయలను ఇప్పుడు జరిగే అభివృద్ధి పనుల కోసం ఉంచామని, బడ్జెట్ సమావేశాలలో ఐటిడిఏ బడ్జెట్ నుంచి మరో 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని వాటిని కూడా శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

మన నేషనల్ హైవే ను సమ్మక్క సారలమ్మ కారిడార్గ్ గా అభివృద్ధి చేయాలని , వివిధ ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలలో జిల్లాలలోని పర్యాటక కేంద్రాలు చారిత్రాత్మక ప్రదేశాల గూర్చి తెలిసే విధంగా, వచ్చే పర్యాటకులను భక్తులను ఆకర్షించే విధంగా చిహ్నాలు, థీమ్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాకు వచ్చే పర్యాటకులు ఎక్కువగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ నిషేధం పై ఒక ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేస్తామని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపుగా పండ్ల చెట్ల పెంపకం చేపట్టాలని అదేవిధంగా రైతులకు పండ్ల చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.జాతర కు వచ్చే రహదారులు ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరం చేస్తూ రోడ్డు విస్తరించడం జరుగుతుందని , విఐపి మార్గం కూడా శాశ్వత అభివృద్ధితో నిర్మాణం జరుగుతుందని, కల్వపల్లి , ఊరట్టం గ్రామం నుంచి వచ్చే రహదారిని 12 కోట్ల రూపాయల పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గద్దెల ప్రాంగణం నుంచి జంపన్న వాగు వరకు సిసి రోడ్డు నిర్మాణం కూడా త్వరలోనే జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశం ల ఎస్సీ ఎస్పీడీసీఎల్ మల్చూర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ మల్లేశం ఈ ఈ ఆర్ అండ్ బి వెంకటేష్, ఈ ఈ పంచాయతీ రాజ్ అజయ్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, మండల ప్రత్యేక అధికారి డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, జిల్లా పర్యటక శాఖ అధికారి సూర్య కిరణ్ తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, సుమన వాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఆగస్టు 04:



మొదటిగా మధిర మండలం ఆత్కూరు గ్రామంలో ఇటీవలే అకాల మరణం పొందిన స్వాతంత్ర సమర యోధులు కంభంపాటి వెంకటరత్నం దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మాటూరు గ్రామంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు మాతృమూర్తి అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు వెంట కపిలవాయి సత్యనారాయణ రాజు, మీనుగు శంకర్, బొబ్బిల్లపాటి బాబురావు, గద్దల శ్రీనివాసరావు, అరిగెల ప్రభాకర్, కోట జ్ఞానేష్, గుండ్ల రత్నబాబు, జాన్ పిటర్, వీరయ్య తదితరులు ఉన్నారు....



## దండు మారెమ్మ అమ్మవారిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి

### అంగరంగ వైభవంగా శ్రీ దండు మారెమ్మ బోనాల వేడుకల

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 04:

కంటోన్మెంట్ పరిధిలోని 3వ వార్డు బాలంరాయిలోని ఆషాఢమాసం బోనాల జాతర పురస్కరించుకొని శ్రీ దేవి దండు మారెమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగాయని, దళిత రత్న అవార్డు గ్రహీత, ఆల్ ఇండియా ఎస్సి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దర్గా రవికుమార్ తెలిపారు. దండు మారెమ్మ అమ్మవారికి వారి ఇంటి నుంచి బోనం సమర్పించడం జరిగిందని అన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దర్గా రవికుమార్ మాట్లాడుతూ... దండు మారమ్మ ఎంతో పవిత్రమైన అమ్మవారని, అమ్మవారిని పూరిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో దండు మారెమ్మ ఆలయ మేనేజర్ సైదులు, కస్తూరిబాయ్, కవిత, పప్పి, భాగ్య, తేజ, రతూక, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 04:

నేడు అనగా ది 05.08.2024 (సోమవారం) 11కెవి ముష్టికుంట్ల ఫీడర్ లైన్ మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన ముష్టికుంట్ల ఫీడర్ పరిధిలోని చిరునోముల, చొప్పకట్లపాలెం,ముష్టికుంట్ల,గ్రామాల్లో రేపు ఉదయం 08:00 గంటల నుండి ఉదయం 11:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

## కౌసల్యను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు04



రాయపర్తి మండలం జింక్ రామ్ తండా వాస్తవ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు %c% సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ గారి తల్లి గారైన నువ్వు నాకు కౌసల్య గత కొద్ది రోజులుగా దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి శ్రీ యశస్విని ఝాన్సీ రెడ్డి

ఇట్టి కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వరాలయ చైర్మన్ టీవీం కృష్ణమాచార్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన



(మొదటిపేజీ తరువాయి..)

గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ఇనగ్రేషన్ ఆఫ్ వర్క్స్ ఎస్‌డిఎఫ్ గ్రాంట్ నిధులతో పెద్దవంగరలో సీసీ రోడ్, ఆర్‌సి తండాలో హాస్పిటల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని,అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్వరాజ్యం దిశగా కృషి చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అతివేగమే ప్రాణాలు బలిగొందా?

- సంఘటన స్థలంలో ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం
- హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ఎలా చనిపోయారన్న విషయంపై పూర్తిస్థాయిలో పోలీసులు దర్యాప్తు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 4:**

శ్రీశైలం డ్యాం గేట్లను ఎత్తివేయడం పట్ల తెలంగాణ నలుమూలల నుండి ప్రజలు, భక్తులు, పర్యటకులు రోజుకు వేలాదిగా తరలివస్తున్నడం జరుగుతుందని పోలీస్, అటవీశాఖ అధికారులు అంటున్నారు. కొంతమంది జల్సాలు చేస్తూ తాగిన మైకంలో వాహనాలు నడుపుతూ ప్రమాదాలను తెచ్చుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆదివారం హైదరాబాదు లోని బొల్లారం (మేడ్చల్) మృతి చెందిన వారితోపాటు ప్రమాదానికి గురైన నలుగురు మేడ్చల్ పట్టణంలోని శ్రీ జయరాం ఆటోమేటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రాక్టర్ మరియు జెసిపి మెకానికులుగా పనిచేస్తున్నారని దోమలపెంట ఎస్సై వీరమల్లు తెలిపారు. ప్రకాష్ 28 కొంపల్లి మండల్.. కావలి రమేష్ 22 అల్లికన్పల్లి దుగ్యాల మండల్, మాచర్ల కిషన్ కనేఖ్య 21 మచ్చ బొల్లారం సికింద్రాబాద్ కు చెందిన ముగ్గురు సంఘటన స్థలంలో మృతి చెందడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పి గణేష్ 20 పిల్లవాడ గ్రామం నర్సాపూర్, మెదక్ జిల్లాకు చెందిన వారికి తీవ్ర గాయాలు కావడం జరిగిందన్నారు. వీరందరూ ఆదివారం ఉదయం 11 గంటలకు బొల్లారం నుండి శ్రీశైలం దేవదర్శనానికి బయలుదేరారని అన్నారు.



మార్గమధ్యలో ఆపుకొని రాత్రి వేళలో శ్రీశైలం ఘాటు రూట్ లో వెళ్తుండగా వటవర్లపల్లి, దోమల పెంట ఘాటు సమీపంలో కొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతిచెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడం పట్ల సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై వీరమల్లు తెలిపారు.






# స్నేహమంటే ఇదేరా...

- పేద ధనిక మతం తారతమ్యము లేనిది స్నేహం
- స్నేహితులతో కలిసి కేక్ కట్ చేస్తున్న జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 04:**

కంటోన్మెంట్ బోర్డు న్యూ బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ వద్ద కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ స్నేహితులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... స్వార్థం లేని స్వచ్ఛమయినది స్నేహమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్, మాల్యాద్రి, బాణాల శ్రీనివాస్ రెడ్డి, వి ఆర్ హాస్పిటల్ ఎండి నందకిషోర్, అజిత్ కళ్యాణ్, దుర్గయ్య, సాయిబాబా యాదవ్, షకీబ్, మోహన్, టింకు గౌడ్, కంపెల్లి శ్రీకాంత్, జాజుల క్రాంతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.








## ఎస్పీని కలిసిన తొర్రూరు రియల్టర్ రాజేందర్ యాదవ్

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు 04:**

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో తొర్రూరుకు చెందిన ప్రముఖ రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రియల్టర్ రాజేందర్ సేవా దృక్పథం గల వ్యక్తి అని, తొర్రూరు పరిసర ప్రాంతాల్లో ఆయన ఆయన చేసిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా ఎస్పీ ఉత్తమంగా పనిచేస్తున్నాడని రియల్టర్ రాజేందర్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో అక్రమ దందాలకు చోటు లేకుండా జిల్లా ఎస్పీ చొరవ చూపుతున్నాడని పేర్కొన్నారు.





# సరళా సాగర్ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

## రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

దేవరకద్ర నియోజకవర్గంలో ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతిగాంచిన సైఫన్ సిస్టం కలిగిన సరళాసాగర్ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులు, పర్యాటక ప్రదేశాల పర్యటనలో భాగంగా ఆదివారం ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, తూడి మేఘారెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, అనిరుద్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, గద్వాల ఇన్చార్జి సరిత తిరుపతయ్య లతో కలిసి సరళా సాగర్ ప్రాజెక్టును సందర్శించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతి గాంచిన సరళ సాగర్ ప్రాజెక్టును గత పదిహేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ప్రాజెక్టు ప్రాంగణంలో ఎకో పార్కును ఏర్పాటుచేసి నీటిలో బోటింగ్ వసతి కల్పిస్తామని చెప్పారు. ఆ తర్వాత కురుమూర్తి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించారు.





# నాటేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు

**మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి ( నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 4 :**

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు దంపతులు ఆదివారం రోజు రైతులు గా మారారు. ఆదివారం వచ్చిందంటే కలెక్టర్లు భార్యా పిల్లలతో కలిసి కాలక్షేపానికి, మల్టీప్లెక్స్ థియేటర్లకు వెళ్తారు, కానీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాత్రం ఆదివారం భార్యా పిల్లలతో కలిసి రైతుల పొలాల వద్దకు వెళ్లాడు. నాట్లు వేసే కూలీల వద్దకు వెళ్లి నారు పీకి కూలీలతో కలిసి నాటు వేసిన ఘటన ఆదివారం మెదక్ పట్టణ శివారులోని ఔరంగాబాద్ శివారులో కలెక్టర్ రాహుల్ రాజ్ కూలీలతో కలిసి నాటు వేశారు. ఔరంగాబాద్ గ్రామానికి చెందిన గొల్ల నారాయణ వరి నాటు వేస్తున్నాడు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం పక్కన నాట్లు వేస్తున్న రైతులను చూసి జిల్లా కలెక్టర్ తో పాటు భార్య శ్రీజ ఇద్దరు పిల్లలు కలిసి పొలం దగ్గరకు వెళ్లారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ పొలం వద్దకు వచ్చిన విషయం తెలుసుకున్న నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. నారు పీకి నాటు మడిలోనికి వెళ్లి కూళ్లతో కలిసి కలెక్టర్ దంపతులు నాటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. నారుమడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటానని, అవసరమైన సలహాలు సూచనలు అందజేస్తానని, రైతులు పండించే పంటలను తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా సాగు చేయాలని రైతులకు తెలియజేశారు. వరి నాట్లు వేసిన పంట పొలాలను పరిశీలించి వరి పంట సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు తదితర అంశాలపై రైతులను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయదారులను అడిగి తెలుసుకున్నారు.

# నేటి స్వచ్ఛదనం-పచ్చదనంలో పట్టణ ప్రజలు పాల్గొనాలి

- పురపాలక సంఘం కమిషనర్ ఉమా



**ఫోకస్ న్యూస్, (సదాశివపేట్)-ఆగస్టు 4:**

స్వచ్ఛతనం పచ్చ దనం కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పురపాలక సంఘం కమిషనర్ ఉమా పత్రిక ప్రకటన ద్వారా పిలుపు నిచ్చారు. వివ రాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నాడు ఉదయం 10 గంటల నుండి పచ్చదనమే మనసుకు వెచ్చదనం స్వచ్ఛతనం అనే స్వేచ్ఛ ప్రకృతి వికసింప చేసే ర్యాలీని చేపట్టాలని స్థాని క పురపాలక సంఘం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వ హించడం జరుగుతుందని కార్యక్రమంలో పట్టణ ప్రజలు వివి ధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తునపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రకృతిని పెంచాలని ఇప్పుడు వనమే జననంమే మనం అని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె కోరారు.



# నిబద్ధత గల అధికారి లక్ష్మణ్ నాయక్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వృత్తి ధర్మాన్ని చిత్త శుద్ధితో అవలంభించిన నిబద్ధత గల అధికారి లక్ష్మణ్ నాయక్ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. పాన్‌గల్ మండల విద్యాశాఖాధికారిగా పద్నాలుగు సంవత్సరాల పాటు పనిచేసి ఇటీవల బదిలీపై రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి వెళ్లిన లక్ష్మణ్ నాయక్ ను సాహితీ కళా వేదిక సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో విలువలకోసం కట్టుబడి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభు త్వ ఆదేశానుసారం నిజాయితీగా పనిచేసి ఉపాధ్యాయుల అధికారుల ప్రజాప్రతినిధుల మన్ననలు అందుకున్నారని శంకర్ గౌడ్ తెలిపారు.వనపర్తి జిల్లాలో పాన్ గల్, వీపనగం డ్ల,చిన్నంబావి మండలాలకు విద్యాశాఖ అధికారిగా సుదీర్ఘ కాలం ఆయన పనిచేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. పైరవీలకు, అక్రమ ముడుపులకు,బెదరింపులకు ఏ మాత్రం లొంగని అధికారిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని శంకర్ గౌడ్ గుర్తు చేశారు.సాహితీ కళా వేదిక ప్రతినిధులు లక్ష్మణ్ నాయక్ ను శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్, గణేష్, జిసిడివో శుభలక్ష్మి, ఉపాద్యాయులు భైరోజు చంద్ర శేఖర్, కంటే నిరంజనయ్య, స్వామి, గంధం నాగరాజు పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికారాన్ని అందించాలి

## – నాగర్‌కర్నూల్ ఎన్‌ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 4:**

ప్రభుత్వం నుండి హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యా బోధన అందిస్తూ... మెనూ ప్రకారం పౌష్టికారాన్ని అందించి తీరాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్ అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలనుసారం ప్రకారం ఆదివారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఉన్న టిటిజి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాబోధన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎలా బోధిస్తున్నారు అనే దానిపై ప్రిన్సిపల్ గోవర్ధన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా పౌష్టిక%శీ% గా పెడుతున్నారా లేదా అన్న విషయం పై స్వయంగా విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు సమయపాలల్లో స్నాక్స్ ఇవ్వాలని ప్రిన్సిపాల్ లు కోరారు. ఆయనతోపాటు ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.




# ట్రస్మా నాగర్ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులకు శిక్షణ

**అచ్చంపేట నియోజకవర్గం**
**(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఆగస్టు 4**

నాగర్ కర్నూల్ జిల్లా ట్రస్మా అధ్వర్యంలో అచ్చంపేటలోని జి.యన్.ఆర్ ఆదిత్య పాఠశాల యందు ప్రేరణ 4.0 అనే కార్యక్ర మంలో ట్రస్మా అభ్యర్థులను అదోషుడు మధుసూదన్ ట్రస్మా సల హా దారు కొమటి రెడ్డి గోపాల్, బ్రెయిన్ ఫీడ్ అధినేత బ్రహ్మం గారు ఉస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ట్రస్మా జిల్లా జనరల్ సెక్రటరీ వై.హలరాజు ప్రభవతి ట్రెజరరీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ పాటశాలలకు ధీటుగా మారుతున్న కాలానికనుగుణంగా ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయ బృందానికి మెలకువలను నేర్పించే విధంగా చిన్న పిల్లలకు ఏ విధంగా భోదిస్తే వారి యొక్క మేధస్సు మెరుగవుతుందో క్లుప్తంగా వివరించడం జరిగింది. ముఖ్య అతిథిగా అతిధులుగా వండర్ కిడ్స్ వైజాగ్ పాఠశాల అధినేతలు రామునాయుడు, వాణిశ్రీ పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ నందు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఇంఛార్జీలు మరియు ప్రి-ప్రైమరీ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.





# స్నేహానికన్న మిన్న లోకాన లేదురా..

- పూర్వవిద్యార్థుల మిత్రబృందం తెలంగాణ మంజీర సమైక్య ఆధ్వర్యంలో స్నేహితుల సమ్మేళనం..
- సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్

**ఫోకస్ న్యూస్, (సదాశివపేట్)-ఆగస్టు 4:**

సదాశివపేట స్నేహానికన్న మిన్న లోకాన ఏది లేదురా అని రాసిన పాటని గుర్తు సదాశివపేట పట్టణంలోని బంగారు మైసమ్మ ఫంక్షన్ హాల్ ల్లో ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల మిత్రబృందం. తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలోహొఫ్రెండ్షిప్ డే ను పురస్కరించుకొని స్నేహితుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి తన చిన్ననాటి మిత్రులతో కలిసి చిన్ననాటి ఆటలైనహొగిల్లిదండ. పిల్లి దూకుడు. బొంగరాలు తిప్పడం. గోటి లాట. చక్రం తిప్పడం. సిగరెట్ బుర్రలాట తదితర ఆనాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు అంబటి విశ్వనాథం. పూర్వవిద్యార్థుల మిత్ర బృందం అధ్యక్షుడు గంట శివయ్య. కనిగిరి శంకర్ గౌడ్. ఎన్నం మల్లేశం. కనక నర్సింలు. ఆర్ కిష్టయ్య ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు స్నేహబంధము ఎంతో గొప్పదని ప్రపంచ ఆదర్శం స్నేహితులు శ్రీకృష్ణుడు కుచేలుడు . కర్ణుడు దుర్యోధనుడు వారి స్నేహం గొప్పదని సనాతన భారతీయ ధర్మంలో తల్లి తండ్రి గురువుహొదైవం తర్వాత స్థానం స్నేహితులది అన్నారు.నిజమైన నేస్తం మిత్రుడే అని కష్టనష్టాల్లో తోడుగా నిలిచేవాడు స్నేహితు లందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంహొ స్నేహితులందరూ కలిసిహసొపంతిభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటిపాముల కృష్ణ.హొవెంకటేశం. బుచ్చి రాములు. శంకర్. సంఘన స్వామి. సాయిలు. శ్రీనివాస్. సంగమేశ్వర్. పూర్వ విద్యార్థుల మిత్ర బృందం. తెలంగాణ మంజీర సమైక్య నాయకులు 50 సంవత్సరాల నాటి స్నేహితులు పాల్గొన్నారు. ఈ వేడుక ఈ తరం పిల్లలు ఆటలు ఆడి స్నేహాన్ని బలంగా పెంచుకోవాలి అని విద్యార్థి విద్యార్థి ని లకు ఫోకస్ పత్రిక ద్వారా తెలియ పర్చారు.

# పలు ఆలయాలలో అమవాస్య అన్నదానలు

## ఆలయాలకు దాతలు సహకరించాలి: జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 04:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాపూజీ నగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, చిన్న తోటలోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్ ను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలు గా ప్రతి అమావాస్య రోజు ఆలయంలో అన్నదానం చేయడం అనవాయితీ గా వస్తుందని, అమ్మవారిని మనసారా కోరుకుంటే కోరిన కోరికలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్ ఆసుపత్రి ఎం.డి.నంద కిషోర్, ప్రకాష్ భాటియా, ఆలయ కమిటీ సభ్యులు అజిత్, ప్రేమ్ ముదిరాజ్, జాజుల విట్టల్ రావు, జాజుల క్రాంతి, రామారావు, నరసింహ, నరేందర్, కంపెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ ఆగస్టు 4:**

అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరు తినిపించుకుంటూ ఫ్రెండ్షిప్ డే వేడుకల్లో ఆనందోత్సవాలతో గడిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఒకరినొకరు అర్థం చేసుకుని స్నేహభావంతో ముందుకు వెళుతూ... గడచిన ఇన్ని రోజుల్లో మంచి ఆలోచనలు... సత్ప్రవర్తన కలిగిన వారితో స్నేహం చేయడం పట్ల ఆదివారం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ సంతోషంతో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



